VISALAANDHRA Phone No. 75301 **** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-50	రు. 6-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సంపుటి 25 సంచిక 334 | విజయవాడ 23—3—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

రెండవ అఖిలభారత పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శన
వి.జి.డబ్ల్యు.ఎం. గ్రౌండ్సు
బందరు రోడ్డు, విజయవాడ
నేటి నుండి ఏప్రిల్ 11 వరకు
నేటి కార్యక్రమం:
రాత్రి 8-00 గంటలకు
ఫైర్ డైవ్
ఎగ్జిబిషన్
ఇంకా 2 రోజులు మాత్రమే.

బొగ్గు ఉత్పత్తిలో బి. సి. సి. యల్. చే రికార్డు స్థాపన

ధన్‌బాద్, మార్చి 22

బొగ్గు ఉత్పత్తిలో భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ (బి. సి. సి. యల్.) రికార్డును నెలకొల్పింది. గనులవద్ద పేరుకుపోయిన నిల్వలను తరలించడం, తరలించడానికి సంబంధించి సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ.

సిబ్బందిలో నిర్వహించబడిన ఇద్దరు - ఉత్పత్తి విక్షేపణం సందర్భంగా ఉత్పత్తి చేయబడిన 20 లక్షల టన్నులకు పైగా బొగ్గు నిల్వలు గనులవద్ద పేరుకుపోయాయి. ఈ నిల్వలు ఎక్కువకాలం యిలాగే వుంచితే అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ముందని బి. సి. సి. యల్ చాంకేరక డైరెక్టర్ శ్రీ వి. యస్. దూబే చెప్పారు.

గనులవద్ద బొగ్గు నిల్వలు ప్రస్తుతం 34 లక్షల టన్నుల మేరకు వున్నవని ఆయన చెప్పారు.

నిల్వలను తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకొనకపోతే ఉత్పత్తి నిలుపు చేయవలసి వస్తుందని ఆయన చెప్పారు.

వివిధ గనులను సందర్శించిన నమూనార్ ప్రతినిధికి, ఆటంకాలను, ఆపిమ అవరణలలో, ఖాళీ స్థలాలను బొగ్గును, నిల్వచేసేందుకు వినియోగించవలసి వుండటం తనిపించింది. వివిధ ప్రాంతాలలో బొగ్గు నిల్వ చేయబడిన ప్రాంతాలు సర్వత్రా వలే కన్పిస్తున్నాయి.

తెయిల్ మరీకాలరీ వద్ద 2½ లక్షల టన్నుల బొగ్గు నిల్వలు వున్నాయి, ఇక్కడ ఇంతకంటే అదనంగా బొగ్గును నిల్వచేసే సౌకర్యంలేదు. మామూలుగా ప్రతిరోజు ఇక్కడి నుండి 8 వేల టన్నుల బొగ్గు తరలించబడుతుందేదని అయితే ప్రస్తుతం రోజుకు 5 వేల టన్నులు మాత్రమే తరలించబడుతున్నదని కాలరీ మేనేజరీ శ్రీ పెకే రహంతుల్లా చెప్పారు.

కాఫీపొడి ఎగుమతి ద్వారా రు. 60 కోట్లు విదేశీమారక ద్రవ్యం

తిరుపతి మార్చి 21

ఈ సంవత్సరం కాఫీని ఎగుమతి చేయటంద్వారా రు. 80 కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించినట్లు కాఫీ బోర్డు ఛైర్మన్ శ్రీ హెచ్. జి. వి. రెడ్డి నెలిక్కడి పత్రికలవారికి చెప్పారు.

1960-61 లో దేశంలో కాఫీపొడి వుత్పత్తి 20 వేల టన్నులుకాగా ప్రస్తుతం ఇది 90 వేల టన్నులకు పెరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం 16 వేల టన్నులకు పైగా కాఫీ పొడిని ఉత్పత్తి చేయటం జరుగుతుందన్నారు.

సాంప్రదాయక ప్రాంతాలలో సేకరిత అనేక కొత్త ప్రాంతాలలో కూడా కాఫీపొడి ఉత్పత్తి జరుగుతున్నదని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చొరవను ప్రదర్శించిందని ఆయన చెప్పారు.

ప్రాథమిక విద్యావ్యాప్తిలో అసంతృప్తికరమైన పురోగతి

లోక్‌సభలో విద్యా మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ మార్చి 22

ప్రాథమిక విద్యను అందరికీ అందుబాటులో వుండేటట్లు చూడటంలో సాధించబడిన పురోగతి సంతృప్తికరంగా లేదని ఇది ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ చెప్పారు.

ఇందుకు సంబంధించి నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఐదవ పంచవర్ష ప్రణాళికలో కనీస అవసరాల కార్యక్రమంగా ఇది చేర్చబడింది. ఆర్థిక ఇబ్బందులవల్ల ఐదవ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు అనుకున్న మేరకు నిధులు కేటాయించలేకపోయాయని ఆయన చెప్పారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చూపిన లెక్కలకు, తృతీయ విద్యా సర్వే ఫలితాలకు తేడా వుందని ఆందోళన కలిగిస్తున్నది. ఈ లెక్కలు ప్రాథమికస్థాయి ప్రాథమిక విద్యను అందరికీ అందుబాటులో వుంచే కార్యక్రమాన్ని అమలు నడుస్తున్న తీరు కూడా ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదని అయినన్నారు.

తొలగత శ్రీ అర్జున్ సేన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కేంద్రంలో ప్రాథమిక విద్యకు ప్రత్యేక బ్యూరోను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని శ్రీ హసన్ చెప్పారు.

ప్రాథమిక విద్యను అందరికీ అందుబాటులో వుండేటట్లు చూచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సరైన చర్యలు తీసుకొనేట్లు చూచేందుకు తమ మంత్రిత్వశాఖలో పాఠశాలవిద్యాబ్యూరో అనే విభాగం పని చేస్తున్నదన్నారు.

ప్రాథమిక విద్యకు కేటాయించినవనరులు ఇతర రంగాలకు మళ్ళించబడినవా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, అర్థిక ఇబ్బందులు, ప్రాధాన్యతా రేఖగాలకు ఎక్కువ నిధులు కేటాయింపవలసిన అవసరం దృష్ట్యా నిధులు తగినంతగా కేటాయించబడిలేవని ఆయన చెప్పారు.

పశ్చిమబెంగాల్‌లో బహుళార్థ సాధక పంపిణీ కేంద్రాలు

కలకత్తా మార్చి 22

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద తూర్పు ప్రాంతానికి చెందిన గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే ప్రారంభించబడిన 35 బహుళార్థ సాధక పంపిణీ కేంద్రాలతో పాటుగా ఈ ఏడాది మరో 39 కేంద్రాలను ప్రారంభించాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భావిస్తోంది.

కార్పొరేషన్ రీజియన్ మేనేజరు శ్రీ యస్. ఘోష్ యిక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ అయిన పైవిధంగా అన్నారు.

పెట్రోలియం ఉత్పత్తులతో పాటుగా, ఎరువులు, విత్తనాలు, కొన్ని యితర వ్యవసాయోపకరణాలు మందులు, ఖాద్యతైలం, వనస్పతి టార్చిలైట్లు బ్యాటరీలు లాంటి అత్యవసర వస్తువులను ఈ కేంద్రాలు గ్రామీణ వినియోగదారులకు అందుబాటులో వుంచుతాయి.

ఇప్పటికే ప్రారంభించిన 35 కేంద్రాలలో 16 కేంద్రాలను పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభించడం జరిగింది, మరో 21 కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి బ్రిటన్ ఆర్థిక సహాయం

భారత్‌లోని హైకమిషనర్‌తో చర్చించానని ముఖ్యమంత్రి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మార్చి 22

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి పెట్టుబడుల విషయంపై బ్రిటను హైకమిషనర్‌తో చర్చించానని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కడుగచేసుకొని తెలిపారు.

అంతకు ముందు శ్రీనివాసులు రెడ్డికి సమాధానంగా కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి మొత్తం పెట్టుబడి రు. 230 కోట్లు వుంటుందని పరిశ్రమల మంత్రి శ్రీ జనారెడ్డి పేర్కొన్నారు.

ఫ్యాక్టరీకి లైసెన్సు పొందిన సంస్థలు కంపెనీ దీన్ని సంయుక్త సంస్థగా ఏర్పాటుగా రూపొందించాలని కోరింది. ఆ అభిప్రాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి అన్నారు.

భూమి విలువ, ఇతర సౌకర్యాలకు సంబంధించి 16 కోట్లు తాము పెట్టుబడి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని కూడా మంత్రి తెలిపారు.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి 2 వేల ఎకరాల భూమిసేకరణకుగాను నోటిఫికేషన్ జారీ అయిందని అయితే భూ సంస్కరణ చట్టం మేరకు రెవిన్యూశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు జాతీకరణంగా సేకరణలో జాప్యం జరుగుతున్నదని మరో ఉన్నప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

అయితే ఈ భూమికి పైన చెప్పిన మార్గదర్శకాలు మినహాయింపులు నిండగా కంపెనీ చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రాజెక్టుకు తుది రూపం ఇవ్వడం పూర్తయ్యాక భూమి సేకరణ, తదితర ప్రాథమిక అవసరాల కల్పనలో ఎలాంటి జాప్యం వుండదని ముఖ్యమంత్రితోపాటు పరిశ్రమల మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ లిమాయే రాజీనామా

లోక్‌సభ సభ్యత్వానికి

న్యూఢిల్లీ, మార్చి 22

సోషలిస్టు నాయకులు శ్రీ మధులిమాయే తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఆయన రాజీనామాను ఆమోదించినట్లు, అది సెటిసుంచే అయిందని లోక్‌సభ సభ్యుడు శ్రీ శరద్ వెల్లడి చేశారు.

శ్రీ లిమాయే బీహార్‌లో బిహార్ ఎమ్మెల్యే నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

తిరుపతి దేవస్థానం సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 22

1972-73 సంవత్సరాలమధ్య తిరుపతి సహకార సంఘంలో రు. 36 వేల మేరకు నిధుల దుర్వినియోగం జరిగిందని, 16 నిధుల దుర్వినియోగం కేసులు బయటపడ్డాయని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చక్రపాణి వెంకట్రావు నేడు శాసనసభలో తెలిపారు.

శ్రీ నిళ్ళంకర వెంకటరత్నం ప్రశ్నకు సమాధానంగా సహకార శాఖామంత్రి తరపున సమాధానమిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై పోలీసులు కేసులు నమోదు చేశారని దాదాపు అన్ని కేసుల్లో చార్జిషీట్ ఈ అవకతవకలకు బాధ్యులని తెలిసిందన్నారు.

కె. దేవరాజులు రెడ్డి అనే చార్జిషీట్ ఒక్కడే దాదాపు 2 వేల నిధులు స్వాహా చేసినట్లు తెలిసిందని అతనిపై కండిషనల్ అటాచ్‌మెంటు ఉత్తరువులు జారీ చేశామని తెలిపారు.

తపాలా సంచిలో స్త్రీ శవం

లక్నో మార్చి 22

తపాలా సంచిలో బయటపడిన స్త్రీ శవం కేసుకు సంబంధించిన "మిస్టరీ" కనుగొనటంలో లక్నో పోలీసులు విజయం పొందారు.

ఈ సందర్భంగా ఒక యువకుడిని, ఇద్దరు స్త్రీలను పోలీసులు విచారణలోనికి తీసుకున్నారు.

ఈ నెల 13 వ తేదీన ఒక చౌకీదారి భార్య అయిన శ్రీమతి మాయాదేవి మృతదేహం దారిబాగ్ రైల్వేస్టేషన్‌కు ఎదురుగా పడివున్న తపాలా సంచిలో బయటపడింది.

శ్రీమతి మాయాదేవి అంతకుముందు ఒక రోజు బజారుకు సరకులను కొనటానికి వెళ్ళి, ఆ తర్వాత జాడ తెలియకుండా పోయింది.

అరెస్టుచేయబడిన ఇద్దరు మహిళలు తల్లీ, కూతుళ్ళని, తల్లి పేరు నమస్తేదేవి, కుమార్తె పేరు శకుంతల అని తెలుస్తున్నది.

హతులైన శ్రీమతి మాయాదేవితో కలసి ఈ తల్లీ, కూతుళ్ళు ఒక వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నారని; దీనిపై వచ్చే ఆదాయ పంపకంలో తగాదా ఏర్పడిందని మిగతా ఇద్దరు శ్రీ కివ్వదలసిన బాకీని శ్రీమతి మాయాదేవి చెల్లించటానికి తిరస్కరించటంతో, తల్లీ, కూతుళ్ళు కలసి మరొక యువకుడు బాలకృష్ణ సహాయంతో ఆమెను జరిపి మాయాదేవిని హత్యచేశారని పోలీసులు వెల్లడించారు.

ఈ నెల 12 వ తేదీన మాయాదేవి ఒక సాంఘీకాను తీసుకుని సరకులవద్దకు వెళ్ళింది. అప్పుడు తప్పిపోగిన మాయాదేవిని శకుంతల, ఆమె తల్లి నమస్తేదేవిలు కలసి బాలకృష్ణ సహాయంతో గొంతునొక్కి చంపినారు.

తర్వాత మాయాదేవి శవాన్ని ఒకగోనె సంచిలోచుట్టి దానిని ఒక తపాలా సంచిలో మూటకట్టి ఆ మూటను దారిబాగ్ స్టేషన్ ఎదుటనడవేసినారు.

హరిజనులకు రాయితీల పట్టాల కొందమే వ్యతిరేకం

పుదుచ్చేరి, మార్చి 22

హరిజనులకు ప్రభుత్వం చేసే రాయితీలను వ్యతిరేకించినట్లే కొంతమంది అధికారులు కూడా వుండడం విచారకరమని కాంగ్రెస్ పక్షాన కార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ నిన్న యిక్కడి అన్నారు.

పుదుచ్చేరి అస్పృశ్యతా నిరోధక ఉద్యమం ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో పసంగిస్తూ ఆమె పై విధంగా నిరాశతో వ్యక్తం చేశారు.

హరిజనులకు ఎందుకు రాయితీలు కల్పించ వలసివస్తున్నదో అర్థంచేసుకోలేని వారే వాటిని వ్యతిరేకిస్తున్నారని, ఈ రాయితీలు రాజ్యాంగంలో వున్నవేనని ఆమె వివరించారు.

అస్పృశ్యతా నివారణకు ఆర్థిక విముక్తి ఒక్కటే మార్గమని, ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాన్ని "పేద వర్గాల పత్రం" పేర్కొనవచ్చునని శ్రీమతి చంద్రశేఖర్ అన్నారు.

హఫీ కమిటీ సిఫార్సులపై త్వరలోనే నిర్ణయం

రాజ్యసభలో మంత్రి శ్రీ సేథీ వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 22

మందుల పరిశ్రమకు సంబంధించి హఫీ కమిటీ అందచేసిన సిఫార్సులపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని రసాయనాలు, ఎరువుల శాఖామంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

ప్రస్తుతం మారేశంలో విదేశీ సంస్థలు ఉత్పత్తిచేస్తున్న మందులవిలువ రు. 270 కోట్లు వుంటుందని చెప్పారు.

లా కమిషన్ పరిశీలన

న్యాయ వ్యవస్థ సంస్కరణకు లా కమిషన్ అందచేసిన నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని న్యాయ శాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు రాజ్య సభలో తెలిపారు.

న్యాయశాఖ పరిపాలనను సంస్కరించాలన్న కోర్కె ఎల్లెడలా వ్యక్తమవుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునన్నారు.

ఎంపాయతీ వ్యవస్థను పునరుజ్జీవింపచేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కంపెనీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ దేవవ్రతదాదూరా నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

గ్రామీణ మహిళలకు పార్ట్‌టైం విద్య అవశ్యకత

కర్నాటక స్పీకర్ వెల్లడి

హైదరాబాదు, మార్చి 22

గ్రామీణ మహిళలు ఉద్యోగాలతోపాటుగా పార్టు టైం విద్యను అభ్యసించడానికి వీలుగా విద్యా వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించాలని కర్నాటక శాసనసభ స్పీకర్ శ్రీమతి నాగరత్నమ్మ నిన్న యిక్కడి తెలిపారు.

బాలికల విద్యకు చెందిన సమస్యలు సూత్రాలపై ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సదస్సులో ముగింపు ఉపన్యాసంచేస్తూ ఆమె పై విధంగా అన్నారు.

వ్యవసాయ పనులన్నిటినీ ఎక్కువగాపాల్గొంటున్న గ్రామీణ మహిళలు తాము చేస్తున్న పనిగంటలు పూర్తయిన అనంతరం విద్య నభ్యసించడానికి యిష్టపడుతున్నారని ఆమె తెలిపారు

తమ కుటుంబ పోషణకు వారికి ఉపాధి కాలకీలకమైందని అదేసమయంలో ఈ మహిళలకు పార్టు టైం విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించడం అవసరమని అన్నారు.

విచిత్ర పేమంటె, పట్టణ ప్రాంతాలలోని వచిత్రాగణులు కొందరు ఉన్నత స్థానాలలో వుండి దేశంలోని మహిళల పాధ్యతను విస్మరించి అవగాహన చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ఉద్యోగార్థమై గాకుండా టాక్సు పేయర్ల డబ్బుతో ఉన్నత విద్యనభ్యసించిన మహిళల వైఖరిపట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. వారిలో చాలామంది తమ విద్యను తాతికి ఏ విధంగానూ ఉపయోగపడకుండా వ్యక్తిగతపరిధి సాంసారిక జీవితాల్లో స్థిరపడ్డారని తెలిపారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామీణ మహిళల్లో అక్షరాస్యతను విస్తరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

మహిళా విద్యకు సంబంధించిన రాష్ట్ర సమితి ఛైర్మన్ శ్రీమతి వి. అమ్మన్నరాజ రాష్ట్ర అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యలు కూడా ప్రసంగించారు.

'ప్రపంచ కుటుంబం' ఇంగ్లీషు మాసపత్రిక

పౌనార్, మార్చి 22

న్యూఢిల్లీనుండి వెలువడే "ప్రపంచ కుటుంబం" అనే ఇంగ్లీషు మాసపత్రికను నిన్న ఉదయం పౌనార్ ఆశ్రమం వద్ద ఆచార్య వినోబాభావే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆచార్య ప్రసంగిస్తూ ఈ పత్రికలో కొన్ని పేజీలలో సంస్కృతం దేవనాగరి భాషలను ప్రచురించాలని సూచించారు.

ఈ సూచన మానవతికకు ఎడిటర్ పార్లమెంటు సభ్యులు శ్రీ శంకర్ దేవ్ తిరస్కరించారు.

తగ్గింపు దరలకు ఎరువుల సరఫరాకై ఆదేశాలు

శాసనసభలో మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 22

తగ్గింపు దరలకే రైతులకు ఎరువుల సరఫరా జరిగేటు చూడాల్సిందిగా అయా అధికారులందరికీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు నేడు శాసనసభలో చెప్పారు

ఏమైనా కొన్ని సంకాల ఎరువుల ధరలు గణనీయంగా తగ్గినప్పటికీ, ఈ తగ్గింపు దరలకు అమ్మకపు పన్నును అత్త చేయాల్సి వున్నందున వాస్తవంగా రైతుకు కొద్దిపాటి లాభం మాత్రమే కల్గుతున్నదని అయన అన్నారు.

ఎరువుల ధరలను మరికొంత మేరకు తగ్గించాల్సిన అవసరముందన్న విషయాన్ని అయన అంగీకరించారు. ఈ విషయాన్ని తాను కేంద్రమంత్రి శ్రీ పింతేతో యిప్పటికే ఫోనుద్వారా సంప్రదించానని, దీనికి సంబంధించి అవసరమైన వివరాలను పంపడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే 246 వ నిబంధనక్రింద కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి ప్రవేశపెట్టిన ఒక తీర్మానానికి సమాధానంగా అయన పై ప్రకటన చేశారు.

ఈనెల 16 వ తేదీన ఎరువుల ధరల తగ్గింపుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి టెలిగ్రాం అందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు పంపిందని మంత్రి తెలియజేశారు.

కంట్రోలు పుత్తివ్వ క్రిందకు వచ్చే యితర రకాలతో పాటుగా అ పుత్తివ్వ క్రిందకు రాని ఎరువుల ధరలను తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు అయన వెల్లడించారు.

విల్వ చేసివున్న ఎరువుల నుండి కూడా తగ్గింపుధరలకు సరఫరా చేయడానికిగాను చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు

దిగుమతి చేసుకున్న లేక స్వదేశీ ముడి పదార్థాల ప్రాతిపదికపై వివిధ పుత్తి దారులు పుత్తి చేసిన వివిధ రకాల ఎరువుల విషయంలో నిర్ణయించిన ధరలను, తగ్గింపు పరిమాణాన్ని అయిన వివరించారు.

ఏరమించిన రచయిత

పారిస్, మార్చి 22

సుప్రసిద్ధ ఫ్రెంచ్ రచయిత జీన్-పాల్ సార్త్రే రచనలకు కాలానికి స్వస్తి పలికారు.

తీవ్రమైన కంటిజ్వాధికి గురికావడంతో ఆయన తన రచనాశ్యవసంగాన్ని విరమించుకున్నారు.

"నేను చెప్పదలచుకున్నదంతా చెప్పానని కంటాలా" అని ఆయన వ్యాఖ్యానించారు.

తీవ్ర అస్వస్థతకు గురైన సార్త్రే వయస్సు 70 సంవత్సరాలు.

రాజధానిలో బస్సు సర్వీసుల పెరుగుదలకు కేంద్రం సాయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ మార్చి 22

నగరంలోని బస్సుసర్వీసుల పెరుగుదలకు ఒక కోటి రూపాయలను కేంద్రం ఇటీవలనే గ్రాంటుగా మంజూరు చేసినట్లు వేదిక్కడి శాసనమండలిలో రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ పని విధానంపై జరిగిన స్వల్పకాలిక చర్చకు సమాధానం మంత్రి శ్రీ చొక్కారావు అలాగు చెబుతూ వెల్లడించారు.

ఈ మొత్తంతో 1976-77 సంవత్సరంలో నగరసర్వీసులకు అదనంగా మరో 65 బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణీకుల సౌకర్యాలకు పెరుగుతున్న కార్యక్రమం చేపట్టినందున కార్పొరేషన్ ప్రతిసంవత్సరంద 2½ కోట్లమంది బస్సు చేస్తోందని జిల్లాల ని ప్రయాణీకులకు రహదార్లు ప్రత్యేక షెల్టర్లను నిర్మించ మరియు ప్రతిజిల్లాకు లక్షరూపాయల చొప్పున కేటాయించినట్లు మంత్రి వివరించారు.

కొద్ది కాలంలోనే నిర్మాణం పూర్తి కానున్న నెల్లూరు, పత్తపల్లి, కావలి మిర్యాలగూడ, గుత్తి, మచ్చిలిపట్నం, తిరుపతి, కడప, పెమగొండ, సంగారెడ్డి గిద్దలూరు, యాదగిరిగుట్ట బస్ స్టేషన్‌లు ప్రారంభోత్సవం చేయబడినాయని శ్రీ చొక్కారావు చెప్పారు.

పెద్దపెత్తున స్టేషన్ల నిర్మాణం, ప్రారంభింపబడనున్న అనిపాబాద్, అడిక్మెట్, మహబూబ్‌నగర్, తెనాలిలో పనులు ఈ సంవత్సరం చేయటమేగాక, రూ. 180 లక్షల అదనపు కాలం మరో 60 బస్ స్టేషన్‌లను తగ్గించటానికి పనిలో ప్రత్యేక నివేదికలు అనుమతి లభించినట్లు చెప్పారు ఇతను ప్రదర్శించటానికి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆర్. టి. సి నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.

హిస్తున్న సర్వేలలో 87 శాతం ఆర్థికంగా గిట్టుబాటు లేని రూట్లు అయినప్పటికీ, ప్రజా సేవకై నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

కడపలో ప్రాంతీయ వర్క్‌షాపు

పరిశ్రమలు సమయంలో బస్సుల పరిస్థితి సక్రమంగా నిర్వహించటానికి అనుకూలంగా కడపలో ప్రాంతీయ వర్క్‌షాపును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

ఈ సంవత్సరం 500 బస్సులను మార్చిడి చేసినట్లు శ్రీ చొక్కారావు చెప్పారు. బస్సుల అవస్థ ప్రయాణాలను గురించటానికై దూరంప్రయాణం చేయనున్నలో పెట్రోల్(గ్రాఫ్)లను అమర్చినట్లు తెలిపారు. ప్రయాణీకులయొక్క అవస్థగా ప్రవర్తించే ఉద్యోగులపట్ల తీవ్రమైన తప్పులు తీసుకోవటం జరుగుతుందని శ్రీ చొక్కారావు తెలియజేశారు.

ఉద్యోగుల సమస్యలు

కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై వచ్చే వారం రోజులలో యూనియన్‌తో చర్చలు సాగించడం జరుగుతుందని ప్రకటించారు.

ధరల పెరుగుదలవల్ల ఈ సంవత్సరం కార్పొరేషన్‌పై బడిన అదనపు ఆదుకోల్లు రూపాయల భారాన్ని పరిష్కరించటానికై వచ్చే ఏప్రిల్ మాసంనుండి పెద్దయెత్తున అదికోల్లు, ఉద్యోగులంతా అనవసరపు బస్సులను తగ్గించటానికి పనిలో ప్రత్యేక నివేదికలు అనుమతి లభించినట్లు చెప్పారు ఇతను ప్రదర్శించటానికి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆర్. టి. సి నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.

తగ్గింపు దరలకు ఎరువుల సరఫరాకై ఆదేశాలు

శాసనసభలో మంత్రి శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 22

తగ్గింపు దరలకే రైతులకు ఎరువుల సరఫరా జరిగేటు చూడాల్సిందిగా అయా అధికారులందరికీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు నేడు శాసనసభలో చెప్పారు

ఏమైనా కొన్ని సంకాల ఎరువుల ధరలు గణనీయంగా తగ్గినప్పటికీ, ఈ తగ్గింపు దరలకు అమ్మకపు పన్నును అత్త చేయాల్సి వున్నందున వాస్తవంగా రైతుకు కొద్దిపాటి లాభం మాత్రమే కల్గుతున్నదని అయన అన్నారు.

ఎరువుల ధరలను మరికొంత మేరకు తగ్గించాల్సిన అవసరముందన్న విషయాన్ని అయన అంగీకరించారు. ఈ విషయాన్ని తాను కేంద్రమంత్రి శ్రీ పింతేతో యిప్పటికే ఫోనుద్వారా సంప్రదించానని, దీనికి సంబంధించి అవసరమైన వివరాలను పంపడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే 246 వ నిబంధనక్రింద కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి ప్రవేశపెట్టిన ఒక తీర్మానానికి సమాధానంగా అయన పై ప్రకటన చేశారు.

ఈనెల 16 వ తేదీన ఎరువుల ధరల తగ్గింపుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి టెలిగ్రాం అందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు పంపిందని మంత్రి తెలియజేశారు.

కంట్రోలు పుత్తివ్వ క్రిందకు వచ్చే యితర రకాలతో పాటుగా అ పుత్తివ్వ క్రిందకు రాని ఎరువుల ధరలను తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు అయన వెల్లడించారు.

విల్వ చేసివున్న ఎరువుల నుండి కూడా తగ్గింపుధరలకు సరఫరా చేయడానికిగాను చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు

దిగుమతి చేసుకున్న లేక స్వదేశీ ముడి పదార్థాల ప్రాతిపదికపై వివిధ పుత్తిదారులు పుత్తి చేసిన వివిధ రకాల ఎరువుల విషయంలో నిర్ణయించిన ధరలను, తగ్గింపు పరిమాణాన్ని అయిన వివరించారు.

తిరుపతి విశ్వవిద్యాలయంలో రక్తచందనంపై ప్రయోగాలు

అటవీశాఖ ప్రణాళికాధికారి వరణ

తిరుపతి, మార్చి 22

రక్తచందనకొయ్య ఉపయోగాలపై తిరుపతి విశ్వవిద్యాలయంలో వివిధకోణాలలో పరిశోధనలు జరుపుతున్నారు. ఈ విషయాన్ని పరిశోధనలు సమన్వయపరుస్తున్న అటవీశాఖ ప్రణాళికాధికారి శ్రీ రాజశేఖరరెడ్డి ఇటీవల జరిగిన పత్రికా గోష్ఠిలో తెలిపారు.

దేశంలోని ఇతర పరిశోధనా సంస్థల సహకారంతో ఈ పరిశోధన జరుపుతున్నట్లు అయన తెలిపారు

సమావేశంలో వేంకటేశ్వర విశ్వ విద్యాలయ గణితశాస్త్ర అధ్యక్షుడు డాక్టరు ఎం. సి. శాస్త్రి భౌతికశాస్త్ర ప్రొఫెసర్ కా॥ జయరామరెడ్డి, భూగర్భశాస్త్ర ప్రొఫెసర్ డా॥ వక్రవాణీ నాయుడు, వృక్షశాస్త్రవిభాగాధ్యక్షుడు డా॥ టి. లోహిదాసు, డా. పి. ఆర్. కృష్ణమ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. రావు పాల్గొన్నారు.

కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోకూడా రక్తచందనం కొయ్యపై సర్వే జరుపుతున్న శ్రీ రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ కొయ్యకు అలు విద్యుత్, పల్కర్పుకు ప్రత్యేకతలు రక్షించగల గుణమున్నట్లు అయనచెప్పారు.

సంగీత వాద్యాలు పరికరాలు తయారు చేసేందుకు కూడా కొయ్య ఉపయోగపడుతుంది యింతవరకు వంట చెరకు ఉపయోగించే ఈ కొయ్య ఇప్పటినుండి అనేక ప్రయోజనాలకు వుపయోగించుకునే విధంగా పరిశోధనలు జరుగుతున్నాయని అయన అన్నారు.

విశ్వవిద్యాలయాలవారి సహకారంతో పరిశోధనలు జరుగుతున్నాయి

ప్రపంచంలో 40 దేశాలకు పైగా రక్తచందనపు కొయ్యను ఎగుమతి చేస్తున్నట్లు 197 లో రు. 25 లక్షలు విదేశీ మారక ద్రవ్యం లభ్యమయినట్లు శ్రీ రా

విశాలాంధ్ర

1976 మార్చి 23 మంగళవారం

గంగానదీజలాల వినియోగంపై బంగ్లాదేశ్ విపరీత వైఖరి

గంగా నదీజలాలను ఉభయదేశాల సమిష్టి ప్రయోజనాల కనుగుణ్యంగా వినియోగించుకోడానికి గత సంవత్సరం ఏప్రిల్‌లో భారత - బంగ్లాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ మేరకు కలకత్తా రేవు ముఖద్వారమైన హుగ్లీనదిలో నౌకాయానానికి తగు నీరు నిల్వచేసేందుకు భారత్ ఫరక్కా వద్ద బ్యారేజి నిర్మాణాన్ని చేపట్టింది.

తరుగు మాసాల్లో బంగ్లాదేశ్‌లోని సరిహద్దుజిల్లాల్లో దాని వలన సేద్యపు నీరు లభ్యమయే పరిస్థితిపై కలిగే ప్రభావాన్ని పరిశీలించేందుకు ఉభయదేశాలు అంగీకరించాయి. ఈ విషయంలో ఉభయులకూ హానికరమయే పరిస్థితులను నివారించడానికి ఉపఖండంలోని మహానదుల - ప్రత్యేకించి గంగా, బ్రహ్మపుత్రల - జలాలను గరిష్ఠస్థాయి వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన సంయుక్త పథకాలను రూపొందించాలని కూడా అంగీకరించడం జరిగింది.

కాగా ఈ సమస్యపై జరగవలసిన ద్వైపాక్షిక చర్చలను కొనసాగించేందుకు ముందుగా ఫరక్కా వద్ద గంగాజలాలను మళ్ళింపును భారత్ నిలిపివేయాలని గతమాసంలో ప్రప్రథమంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం అధికారికంగా షరతు విధిస్తూ తెలియచేసింది. ఈ వైఖరి గతంలో జరిగిన ఒప్పందానికి, అలాగే ఉభయదేశాలమధ్య యింతకుముందున్న స్నేహ సంబంధాల పునరుద్ధరణకు జరిగే కృషికి విఘాతం కలిగిస్తుందని భారత పేర్కొంది. ఇంతకుముందు అంగీకరించినట్లుగా పై ఒప్పందాల వివరాలను సమగ్ర అధ్యయనం చేయడానికి వీలుగా ఉభయదేశాల ప్రతినిధులు తిరిగి ఢాకాలో సమావేశం కావాలని ఢిల్లీ విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్నే యిటీవల లోక్‌సభలో భారత విదేశాంగ శాఖ మంత్రి శ్రీ వై బి చావన్ పునరుద్ఘాటించారు

సవ్యమైన ఈ భారత్ విజ్ఞప్తికి సమాధానంగా బంగ్లా ప్రభుత్వం గత వారం పంపిన పత్రంలో మరింత విపరీతమైన, విద్వేషపూరితమైన వైఖరి నవలంభించింది. ఉభయులకూ సంబంధించిన సమస్యలను సంప్రదింపులు. చర్చలద్వారా పరిష్కరించుకోవాలన్న ద్వైపాక్షిక కృషి స్థానే ఈసమస్యలో ప్రపంచ బ్యాంకును యిరికించి దీనిని అంతర్జాతీయ సమస్యగా మార్చాలన్న వైఖరి ద్యోతక మవుతోంది. బంగ్లా ప్రభుత్వ వైఖరిని ఆసరాగా తీసుకొని ఆ దేశంలోని భారత్ వ్యతిరేక వర్గాలు, ప్రచార సాధనాలు విద్వేషపూరితమైన ప్రచారాన్ని ఉధృతం చేశాయి. భారత్ - బంగ్లా సత్సంబంధాలు గిట్టని విదేశీ శక్తుల ప్రోత్సాహంతో ఈ ప్రచారం నిరాఘాటంగా సాగిపోతున్నది.

బంగ్లాదేశ్ అవతరణ సందర్భంగా భారత్ స్వయంగా తాను ఎన్నో యిబ్బందులకు లోనైకూడా వంగబంధు షేఖ్ ముజిబుర్ రహ్మాన్ నాయకత్వాన జరిగిన విమోచనోద్యమానికి అందించిన సహాయ సహకారాలను మొదటినుండీ వ్యతిరేకించిన దేశ విదేశీ శక్తులే భారత్ వ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయి. గత ఆగస్టులో జరిగిన విషాదకర పరిణామాల అనంతరం బంగ్లాలో వీరి కార్యకలాపాలు అధికతరమయ్యాయి.

ఉభయ దేశాలమధ్య తొలిసత్సంబంధాలను పునరుద్ధరించుకోడానికి గత డిసెంబరులో బంగ్లా అధ్యక్షుని ప్రత్యేక దూత అబ్దుస్ సత్తార్‌తో జరిగిన చర్చల సందర్భంగా కుదిరిన భారత్ వ్యతిరేక ప్రచారాన్ని అరికట్టాలన్న అవగాహనకు విరుద్ధంగా అది కొనసాగుతుండటం విచారకరం. పైగా ఢాకా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఆ విద్వేష ప్రచారానికి ప్రోత్సాహం యిచ్చేవిధంగా వుండటం ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలు కాంక్షించే వారందరికీ ఆందోళన కలిగించే పరిణామం అనడంలో సందేహం లేదు.

బరీఫ్ పంటకు రైతులకు రు. 5 కోట్ల రుణం

ఏలూరు మార్చి 22

ఖరీఫ్ పంటకాలానికి వ్యవసాయ దారులకు బరువు కొట్టడానికి రూ. 5 కోట్ల రుణం మంజూరు చేస్తారని ఆ మొత్తాన్ని వడ్డీ సాయి తగ్గింపుగా ఏ.డి.బి. చేసుకుంటారని తీవ్రంగా యత్నిస్తున్నందున నన్నకాడు రైతాంగం 70 శాతం దాని ప్రయోజనాన్ని పొందగలుగుతారని కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ పాల వెంకటాచారి తెలియజేశారు.

మరొక 25 లక్షల రూపాయల రుణాన్ని బకాయిదారులకు సహకార సంఘాలద్వారా జిల్లా కలెక్టరు సహాయ్యపై వసూలు చేస్తారని ఆ సహకార సంఘాల పాలక వర్గాలు గొర్రెలు ఇస్తారని తెలుపుతూ. ఎడతెరపి కట్టమీపన దగ్గిరా వృద్ధులవారి ఆదికర్పనకు తోడ్పడుతుందని తెలిపారు

చేపల పెంపకం సరస్సుల పథకం

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎస్ ఎస్ మహారి మొన్న కొల్లేరు ప్రాంతంలోని కొల్లేశ్వర దుర్గాపురం వద్ద చేపల పెంపకం సరస్సుల త్రవ్వకం ఎత్తివేసికి ప్రారంభోత్సవం చేశారు

కొల్లేరు ప్రాంత గ్రామాలకు చెందిన 176 మంది మత్స్యకారులను ఈ పథకం ప్రయోజనం పొందుతుంది. ఒక్కొక్క సరస్సు త్రవ్వకానికి రు. 21 లక్షల ఖర్చవుతుంది. ఏలూరు కో-ఆపరేటివ్ లాండ్ మార్టగేజ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ సూరాంటి వీరాస్వామి, ప్రాంతీయ సభ్యుడు అధ్యక్షత వహించారు

జూన్ మాసాంతం నాటికి తవ్వకం పని పూర్తి కావాలని వి డి ఓ శ్రీ సూర్యనారాయణ ఆ ప్రాంతంలోని మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు

(వి. వి.)

కడప జిల్లాలో మార్చి 21

దేశంలో ప్రతి సంవత్సరం కొద్దిప్రమాదాలలో దాదాపు 11 వేల మంది మరణిస్తున్నారు వీరిలో 50 శాతం మంది పాదచారులు, 25 శాతం మంది సైకిల్ ప్రయాణీకులు

అతివాద - మితవాదాలు, దక్షిణ - వామపక్షాల వ్యత్యాసాల చర్చ కేవలం నిష్ప్రయోజనకరమైనదా?

దక్షిణ పక్షం - వామపక్షం మధ్యగల వ్యత్యాసం యొక్క ప్రాధాన్యతను నిరాకరించడమంటే మామూలుగా ఏమీ తెలియక పోవడం వల్ల నో, లేక వాస్తవాన్ని అంగీకరించకుండా తలాయించి ప్రజలను సందర్భరోళంలోకి నెట్టడమో అవుతుంది దక్షిణ పక్షం - వామపక్షం అనే పదాలు ప్రధానమైన తరహాలోనవలేవా నివాన్ని కర్యవిస్తాయి అందే అభివృద్ధి నిరోధక ప్రగతిశీలవర్గాలు, శక్తులు, పార్టీలు వుంటాయని అని నిర్వచిస్తాయి ప్రజలకు సేవ చేయడంతోబాటు వారిని సమీకరించి, బాధ్యతపరులని వాంచించే తారెవరైనా ఈ వాస్తవాన్ని అంగీకరించాల్సి వుంటుంది.

కాగా దక్షిణ పక్షమే అభివృద్ధిరోధక శక్తులని వామపక్షం అంటే అభివృద్ధి కాదు, ప్రగతిశీల శక్తులని ఎందుకు పిలుస్తున్నామన్న కారణాన్ని తెలుసుకోవడం అవసరం. అది చారిత్రక యాథార్థిక పరిణామవల్ల జరిగింది. 1789 ఫ్రెంచి విప్లవ కాలంలో జాతీయసభలో ప్రెసిడింగ్ అధ్యక్ష స్థానంలోని అధికారి ఎడమవైపు అతవాద ప్రగతిశీల భావాలున్నవారు, అయిన కుడివైపు ధాంధనులు, అభివృద్ధి నిరోధక భావాలున్నవారు, మధ్యభాగంలో మధ్యేమార్గ శక్తులు స్థానాలను ఆక్రమించారు. తత్ఫలితంగానే దక్షిణపక్షం. వామపక్షం అన్న పదాలు ఆలా ఏర్పడ్డాయి. అప్పటి నుండీ యిదే పద్ధతి అదరణలో వుంది.

కాగా, ఆదరణలో ఈ పద్ధతి ఇతర దేశాలలో నే కాకుండా మన దేశంలో కూడా వుందన్నది మన్నవ్వం కమ్యూనిస్టులు లేక మార్క్సిస్టు-లెనినిస్టులు మాత్రమే దాన్ని అనుసరిస్తారని అనడానికి వీల్లేదు ఈ శక్తులకు చెందనటువంటి వ్యక్తులు కూడా దాన్ననుసరిస్తుండటం గమనార్హం. ఉదాహరణకు, ఇటీవల ఉండిపోరలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రధాని శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ, "దక్షిణ పక్షం వైపుకు మొగ్గే విధానాలను తాను అనుసరించడంలేదని, తన విధానాలు మౌలికంగా "మధ్యే మార్గంలో" వామపక్షం మొగ్గు" కల్గి యున్నాయని ఖచ్చితంగా చెప్పారు. అమెకు తాను ఏమి మాట్లాడుతున్నదీ తెలుసునన్న విషయం ఎవరైనా గుర్తించగలరనడంలో సందేహంలేదు

ప్రామాణిక సూత్రాలు

ఎవరు దక్షిణ పక్షవాదులు? ఎవరు వామపక్ష వాదులని నిర్ణయించడానికి ప్రామాణికం ఏమిటి? ఒక సమాజంలో అత్యధిక మెజారిటీ వర్గం పురోగతికి కల్గించే నిలువు చేస్తున్న అడ్డంకులను, ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలను దేశం, సమాజం సమన్వయను పరిష్కరించడంలో అస్థిరతలే అస్తిత్వమైన సంఘాలూ, వ్యక్తులూ, ప్రజావళికి ఆత్యధిక మెజారిటీకి హానికరమైన, ప్రమాదకరమైన దైనందినటికి సమాధానికి సంబంధించిన ఏవైతే వర్గాలు, తరగతులు ఈ పరిణతి నుండి లాభం పొందుతున్నయో వాటిని పరిరక్షించే అనంతరం వచ్చే పరిణామే ఆ ప్రామాణికం.

సామాజిక పురోగతిని నిరోధించే అడ్డంకులనుండి లాభం పొంది ఎవరైనా సరే దక్షిణపక్ష లేక అభివృద్ధిరోధకులుగా పిలువబడితారు. అవి వ్యాప్తి ప్రయోజనాల దృష్ట్యా యదాతథ పరిణతి కొనసాగాలని వీరు కోరుకోవడం సున్నిష్టం అందువల అస్తిత్వంలో వున్న పరిణతి కొనసాగడానికి వారు అడ్డమైన ఎత్తివేతకి పూనుకుంటారు అవసరమైతే సామాజిక పురోగతిని అడ్డుకోడ్డడానికి తిరోగమన శక్తులకు పాల్పడితానికి కూడా వెనుకాడరు.

యదాతథ పరిణతిని తీవ్రంగా వ్యతిరేకించడంతో బాటుగా, సామాజిక పురోగమన సంధాన అడ్డుపడగలిగే అన్ని అడ్డంకులను పూర్తిగా, సత్వరంగా తొలగించాలని విప్లవ చుకున్న శక్తులు వామపక్ష వాదులుగా నిలుస్తారు. ఈ శక్తులు ఛిద్రంగా తమను విచ్ఛిన్నంచేసే లేక ఒంటరిగా పడవలసి ఎటువంటి దుస్సాహసికి ఎత్తుగడలనైనా తిరస్కరిస్తాయి. అయితే అవి తమలక్ష్యానికి తిలోదకా లివ్వకుండా. అత్యంత మెజారిటి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సత్వరమైన ఉన్నత శ్రేణికి చెందిన పద్ధతులు. కార్యాచరణల ద్వారా దీనిని సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తాయి.

ఇక మధ్యే మార్గ శక్తులను పరిశీలిద్దాం. ఈ శక్తులు కూడా యదాతథ స్థితికి ఏదో కొంత తోడ్పాటు నిచ్చేవిగా వున్నప్పటికీ సామాజిక పురోగమనాన్ని ఆపుకొడ్డే అడ్డంకులను తొలగించడంవల్ల లాభం పొందుతాయి. అందువల్లనే అవి వామపక్షపురోగతిని వ్యతిరేకించవు. అయితే దానిని అదుపులో పెటి. సాధ్యమైనంత మందికోడ్డగాను, సాధ్యమైనంత రాజీ పడుతూ కార్మిక వర్గానికి మిత్రులు. కార్మిక వర్గం, గ్రామీణ రైతాంగం, మధ్యతరగతి వర్గం, వారి ప్రతినిధులు వామపక్ష శక్తులను రూపొందిస్తాయి ఈ శక్తులు జాతీయ - పజాతంత్ర విప్లవాన్ని సత్వరం పూర్తిచేయాలని అన శక్తితో ఉండడమే గాక పెట్టుబడిదారేతర పంథాలో పారిశ్రామికీకరణ చెందాలని కోరుకుంటాయి.

అందువల్లనే, మన దేశంలోని ప్రస్తుత పరిస్థితిలో ఒక ప్రత్యేక వర్గం పార్టీలేక వ్యక్తి వ్యవహారాన్ని నిర్ణయించడానికి ప్రామాణికం ఏమంటే జాతీయ ప్రజాతంత్ర విప్లవ శక్తులవల్ల తీసుకునే వైఖరిపై ఆధారపడివుంటుంది.

కార్యాచరణ నిర్ధారణకు తోడ్పడే అంశం

అదే సమయంలో ప్రారంభం నుండీ కూడా వర్గాలు పార్టీలు, వ్యక్తులు తాత్పర్యంగా తమ ప్రయోజనాలకో లేక తమకు మద్దతునిచ్చే వారి ప్రయోజనాలకో వినియోగపడే వైఖరులను లేక విధానాలను ఎల్లవ్వుడు ఆమోదించరన్న విషయాన్ని గుర్తుంచుకోవడం అవసరం. మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీ ప్రధానమైన కార్యాచరణాంశం ఏమంటే ఒక దానిగురించి స్పష్టమైన అవగాహనను కల్గివుండటమే గాక, ప్రజాపక్షాన్ని, యితర మిత్రవర్గాలను సరియైన వైఖరులను అనుసరించేట్లు చేయడానికి కీలుగా ఆలాంటి ధోరణి అవలంబించి కృషిచేయడం అవసరం ఉదాహరణకు, దక్షిణపక్ష పార్టీలను అనుసరిస్తున్న ఇతర దక్షిణపక్ష వాదులుగా కొట్టివేయడం పొరపాటు అవుతుంది పూగిసలాడ వైఖరి నవలంబించి దక్షిణపక్షంతో రాజీపడే మధ్యేమార్గవాదులు రాజకీయ ప్రతిపక్షమని అభివృద్ధి నిరోధకులుగా భావించడం కూడా పొరపాటు అవుతుంది. ఈ ఉగిసలాటలు, రాజీ రోరణులను తీవ్రంగా విమర్శించి, ఖండించాల్సిన అవసరం వుంది. అంతేకాదు వారిచ్చే వివరాంద్వారా మార్క్సిస్టు పార్టీను, వ్యక్తులను నిర్ణయించే ధోరణి వల్ల అప్రమత్తత అవసరం. తమ విధానాలు, కార్యాచరణల దాత్యాత్మక పరిశీలన ద్వారా వాటిని నిర్ణయించాల్సి వుంది ఉదాహరణకు మార్క్సిస్టువార్టీ, లెనినిస్టువార్టీలు, తీవ్రమైన వామపక్ష నినాదా లివ్వొచ్చు. అయితే వాస్తవానికి మార్క్సిస్టువార్టీ దక్షిణపక్షంలో పోరాడటానికి తిరస్కరించి దానితో చేతులు కలపడానికి సైతంవామపక్షంలో లెనినిస్టువార్టీ మొత్తంగా పంథాసమైపోతోంది అందుకనే పార్టీలను అభిప్రాయంగా మాత్రమేకాకుండా, చేతల్లో అవకాశవాద ధోరణి అవలంబించే వామపక్ష అవకాశవాదులుగా అభివర్ణించవచ్చు.

అని గాకుండా తాము దక్షిణ పక్షమూ కాదు, వామపక్షమూకాదు ఏ వాదులము కాదు అని బయలుదేరే వారు ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో దక్షిణ పక్ష వాదులకు పోనిస్తుంటారు అత్యవసర పరిస్థితి ప్రకటనను వ్యతిరేకించే వారికి విశేషంగా తోడ్పడే వైఖరిలో కార్యకలాపాలను కొనసాగించవచ్చునన్న విషయం గుర్తుంచుకోవడం అవసరం. వారిని కూడ పడవడిక ఆదరణలకు సంబంధించిన బాహ్యాత్మక పరిశీలన ద్వారా నిర్ణయించాల్సి వుంది.

కాగా దక్షిణ పక్షం వామపక్షం మధ్య వ్యత్యాసం చూపడం అర్థరహితం కాకోరు తప్పిన్నంగా పలవంతమైన కృషి పల్వనన్నప్పుడు ఈ సత్యాన్ని గుర్తుంచుకోవడం అవసరం.

అమెరికా వ్యతిరేక ప్రదర్శకులపై బాంబుదాడి

థాయ్‌లాండ్‌నుండి సైన్యాల ఉపసంహరణకై వేలాది మంది ప్రదర్శన

బాంకాక్. మార్చి 21

అమెరికా సైన్యాలు ఉపసంహరించుకోవాలని డిమాండుచేస్తూ థాయ్‌లాండ్‌లో ప్రదర్శనలు జరిగాయి. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి వచ్చిన వేలాది మంది ప్రజలపై జరిగిన బాంబుదాడి, కాల్పుల వలనగా నలుగురు చనిపోయారు.

మరో 80 మంది ప్రదర్శకులు కూడాగాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి

బాంబు విసిరినట్లు అనుమానించిన వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని అధికార రేడియో ప్రకటించింది.

థాయ్‌లాండ్ ప్రధాని ఉక్రిట్ ప్రమోజ్ కోరిన విధంగా అందు నెలలో మొత్తం సైన్యాలను ఉపసంహరించుకోవటానికి అమెరికా హామీ యివ్వాలని కోరుతూ ప్రదర్శన జరుగుతుండగా యీ బాంబు దాడి జరిగింది.

4 వేల మంది ప్రదర్శకులు ముందుకు సాగుతుండగా అమెరికా అనుకూల ముఠా ఒకటి కాల్పులు వేయడంతోనూ బలీ మోటార్ తుపాకులతో కాల్పులు ప్రారంభించింది. కాల్పులలో తీవ్రంగా గాయపడిన కొంతమంది బతకడం కష్టమని డాక్టర్లు చెప్పారు.

4000 మంది అమెరికా పటాలాలు నలుగు నెలలో దేశాన్ని వదలిపోతాయని నిన్న థాయ్‌లాండ్ ప్రభుత్వం ఆదేశించింది

అమెరికా ప్రకటన

సైనికుల ఉపసంహరణ మినహా థాయ్‌లాండ్‌లో అమెరికా కార్యకలాపాలన్నింటినీ నిలుపు చేసినట్లు రాయబార కార్యాలయం లోని అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

సంవత్సరం లోగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు

—సంజయ్ గాంధీ

తిరుపతి, మార్చి 21

20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి నిర్ణయించిన అన్ని అంశాలను ఒకసంవత్సరంలో పూర్తి చేయవలసి వున్నదని యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సంజయ్ గాంధీ నొక్కి చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వద్ద విద్యార్థుల యువజనుల సభలో మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమం తర్వాతి యితర కార్యక్రమాలను చేపట్టవస్తున్నారు.

విద్యార్థులుకట్నాలుతీసుకోరోదని ప్రతిజ్ఞ తీసుకోవాలని, అలాగే కులం ఆధారంగా వివక్షత లేకుండా కార్యక్రమం తర్వాతి యితర కార్యక్రమాలను చేపట్టవస్తున్నారు.

ఏ ఉద్యమం లేకనిద్దాంత యొక్క లక్ష్యమైన పేదప్రజలకు అర్థికంగా ముందుకు వచ్చేందుకు సహాయపడేదిగా వుండాలన్నారు.

విజయవాడ సూపర్ బజారుకు లాభాలు

విజయవాడ, మార్చి 21

1974-75 లో విజయవాడ సూపర్ బజారుకు రు. 2.40 లక్షల లాభం వచ్చిందని జిల్లా రెవిన్యూ అధికారి, విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు చైర్మన్ శ్రీ ఎం వి మహాపాత్ర తెలిపారు

స్టోర్సుకు రు.10 వేలతో కొత్తగా నిర్మించిన గోదామును ప్రారంభిస్తూ అయన పై విషయం తెలిపారు.

కొన్ని వస్తువుల అమ్మకాలలో ప్రోత్సాహక పన్నతి ప్రవేశపెట్టడం జరుగుతుందని నివిమయదార్థ సంఖ్యను పెంచడానికిగానూ ప్రతినెలా జాక్‌పాట్ టికెట్ పద్ధతిని ప్రవేశపెడదానికి యోచించడం జరిగిందని అయన తెలిపారు.

బనగానపల్లి పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుని హత్య

కర్నూలు, మార్చి 21

బనగానపల్లి పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మద్దులేటి రెడ్డిపై నిన్న రాత్రి బనగానపల్లి వద్ద తుపాకులు వ్యక్తులు దాడిచేసి హత్యచేశారు.

శ్రీ రెడ్డి అయన తోటమండి తిరిగి వస్తుండగా ప్రత్యర్థి వర్గాలవారు దాడిచేయగా అయిన బ్యాంక్ భవనంలోనికి ఎదురుగా తలుపు పట్టుకొని తింపివేశారు

పోలీసులు గ్రామంలో శాంతిభద్రతలకై గస్తీకాస్తున్నారు.

ఫ్లాష్‌లు

విజయనగరం బస్‌స్టాండు దుస్థితి

మహాశయా,

విజయనగరం బస్టాండులో ప్రయాణీకులకు మరుగుదొడ్డి, మంచినీటి సదుపాయం ప్రయాణీకులు విశ్రాంతి తీసుకొనే సౌకర్యాలేని లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు

ఈ బస్‌స్టాండుకు ప్రతిరోజూ దాదాపు 100 కు పైగా ఆర్. టి. సి. బస్సులు ఏమువేటబస్సులువచ్చి పోతుంటాయి ఈ బస్సులలో వేలసంఖ్యలో ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. పురుషులకు కాకపోయినా, స్త్రీలకైనా మరుగుదొడ్డులేవు

విశ్రాంతికోసం ఏర్పాటుచేసిన మూడు షెడ్లలో బయటింటిం దుకాణాలుండడం చేత ప్రయాణీకులు కూర్చునే అవకాశం లేకుండావుంది

మంచినీటికోసం నిర్మించిన టాంకు ప్రయాణీకులకు ఉపయోగపడడంలేదు

బస్‌స్టాండు దుస్థితిని, ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే అధికారులు అవసరమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

మొకర అప్పారావు,
విజయనగరం.

ఏలూరులో యిదిబ్బలో వీధి దీపంలేని స్థితి

మహాశయా,

ఏలూరు నరసరావిపేట 2 వ వార్డులో యిదిబ్బలో దాదాపు ఒక సంవత్సరంనుండి వీధిలైట్లులేవు. రోగిన ఈ ప్రదేశంలో అగ్నిప్రమాదాలు దొంగతనాలు జరిగి ప్రజలు ఎంతో నష్టపడ్డారు,

ఈ విషయమై లైటింగ్ ఇన్స్పెక్టర్ (మున్సిపాలిటీ) దృష్టికి తీసుకొనిపోయినా ఫలితం లేకపోయింది.

కూడలివ్రదేశంలోవున్న స్తంభానికి ఒక లైటును అమర్చాల్సిందిగా మున్సిపల్ కమిషనరుకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
పామర్ల నాగేశ్వరరావు

చింతలపూడి తాలూకాలో బస్సుల కొరత

మహాశయా,

చింతలపూడి తాలూకాలో తగినన్ని బస్సు రూట్లు లేవి కారణంగా ప్రజల ప్రయాణాలకు ఇబ్బందిగా పరిణమించింది

ముఖ్యంగా తాలూకా ప్రధాన కేంద్రమైన చింతలపూడికి 20 మైళ్ళదూరంనుండి మిట్టగూడెం, రావిపాడు, బొంగాలెం తదితర గ్రామాల నుండి వచ్చే ప్రయాణీకులకు బస్సు వసతిసౌకర్యాలు లేవు

ఈ రూటులో రోడ్డు సరిగాలేదని ఆర్. టి. సి. వారు బస్సులను నడపడం లేదు. ఇటీవల వరకు తిరిగిన రెండు ప్రయివేటు బస్సులు రూటు వర్కుటి తిరిగి అతికక పోవడంచేత ఆగిపోయాయి. కొత్తవర్కుటి పొందినవారు రెండు నెలలు దాటినా బస్సులను నడపడంలేదు అందువలన ఆ రూటులోవున్న దాదాపు 15 గ్రామాల ప్రజలు ప్రయాణ సౌకర్యాలు లేకుండా పోయాయి.

చింతలపూడి తాలూకాను వెనుకబడిన ప్రాంతంగా ప్రభుత్వంవారు ప్రకటించడం జరిగింది అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించకపోగా, వున్న సౌకర్యాలులేకపోవడం శోచనీయం.

ఈ పరిస్థితి గమనించి పై రూట్లలో బస్సులను నడిపడానికి ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
కారుమూడి సత్యన్నారాయణ
చింతలపూడి

బూర్గంపహాడ్ పోస్టాఫీస్ దుస్థితి

మహాశయా,

స్థానిక పోస్టాఫీసు పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా తయారైనందుకు ప్రజలు చాలా అసంతృప్తి చెందుతున్నారు ఇక్కడి యం. ఓ. గారు, సిబ్బంది గారు చేయాలసిన చాలా పనులు ఎడుతున్నదని అనగా గంట, అంగంటు సమయం పడుతుంది కారణము ఏ పోటి అనగా ఇక్కడి పోస్టుమాస్టరు ఇద్దరు గుమాస్తాలు వుంటారు. కాని, రెండు మూడు నెలలనుంచి ఒక గుమస్తా మాత్రమే వుండటంవలన ఒకే గుమస్తా అన్ని పనులు చూస్తుండటంచే ప్రజలందరికీ పోస్టాఫీసులో పనులు చాలా ఆలస్యంగా పూర్తిగావున్నవి. కావున బూర్గంపహాడ్ ప్రజలు యిబ్బందులుద్యమిస్తే వుంటారని రెండవ గుమస్తాను పంపి పనులు చేయుటంలేదు ఇన్సుంతిలో పోస్టర్ సూపరింటెండెంట్‌గారికి విజ్ఞప్తిచేస్తున్నాను

ఇట్లు
డి పున్నయ్యండ్,
బూర్గంపహాడ్

మంచినీళ్ళకు నోచుకోని గ్రామం

బీమవరం మండలానికి కట్టమూడి తిరాడు మోడి గ్రామంలో సుమారు 1000 మంది ప్రజలున్నారు ఇది చాలా వెనుకబడిన గ్రామం ఈ గ్రామానికి మంచినీటి సౌకర్యంలేదు.

ఈ గ్రామానికి పై భాగంలో వున్న పెద్ద రైతులు పంటకాలువకు గండ్లు కొట్టి దిగువనవున్న ఈ గ్రామానికి నీరు రాకుండా చేస్తున్నారు గ్రామంలో బావులు త్రవ్వితే ఉప్పునీరు పడుతోంది మోడి గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని తిండి, బట్టలు యివ్వాలని కోరడంలేదు కేవలం మంచినీటి సౌకర్యం కల్పించాల్సిందిగా కోరుతున్నాము.

ఇట్లు.
కర్రి అన్నంపాప్పమ్మ,
(మాజీ సైనికుడు)
మోడిగ్రామం

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలు

మహాశయా,

ఈనాడు ఎమ్మెస్సీ నిత్య జీవితంలో లాభదాయకముగా వున్నది. దానిలో విద్యా విధానములో కూడా కొంతవరకు మార్పు వచ్చినది. ఆంధ్రప్రదేశ్‌లోనున్న యూనివర్సిటీలలో విద్యా సంవత్సరము సకాలములో ప్రారంభము జరిగినది. మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సు విద్యా సంవత్సరము జులై 76 లో ప్రారంభమైన వలయియున్నది కాని అవి ప్రారంభింపనున్నట్లు ఖచ్చితంగా తెలియడంలేదు. కనుక విద్యార్థి నష్టత్వము జరుపబోవు మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సు జూన్ 1976 లో జరిపితే బాగుంటుందని నా అభిప్రాయము ఇంటర్‌మీడియట్ పరీక్ష పలితాలు ప్రకటించక మునుపే బి. ఐ. టి. వారు నిర్వహించు మాదిరిగా మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సు కూడా నిర్వహించడము చాలా వుపయోగకరముగా వుండుందని భావించుచున్నాము.

ఇప్పుడు మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సులో తప్పు మెడికల్ సీట్సు లభించనివారు చాలా నష్టపోవుచున్నారు. వారు డిగ్రీకోర్సులలో చేరుటకు అవకాశం లేకుండా వున్నది. ఇట్టి పరిస్థితులలో వారు ఒక సంవత్సరం వృథా అగుచున్నది. వేలకొలది యువకులైన విద్యార్థులు యీ మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సుతో హాకాలా లేక గ్రాడ్యుయేట్ కోర్సులకు కాలేజీలలో చేరడమా అనే విషయము సందిగ్ధముగా నున్నది. మెడికల్ ఎంట్రెన్సులో సీటు లభించనప్పటికి వారు చేరినటువంటి కాలేజీలో ట్రాన్సఫరు సర్టిఫికెట్సు తీసుకొనుటకు మేనేజిమెంటువారు పెట్టుచున్న యిబ్బందులకు గురియగుచూ నానా అగచాట్లతో ట్రాన్సఫరు సర్టిఫికెట్లు తీసుకొని మెడికల్‌లో చేరుట జరుగుచున్నది.

పై తెలిపిన యిబ్బందులేగాక ట్యుటోరియల్ కాలేజీలవారు నిర్వహించుచున్న కొన్ని అడ్వర్టయిజుమెంట్లకు పేద, ధనిక వర్గములవారు లొంగి ఆశతో చాలా ధనమును దుర్వినియోగము పరచుచున్నారు.

ఈనాడు మన ప్రభుత్వము విద్యా విధానములో సమగ్రమైన మార్పులు తీసుకొనుచున్నందుకు అభినందనలు తెలుపుచూ, మెడికల్ ఎంట్రెన్సు ఎగ్జామినేషన్సు నిర్వహించడములోవున్న లొసుగులను సవరించి తగిన సదుపాయములు చేయాల్సి విద్యార్థుల భవిష్యత్తుకు సరియైన మార్గమును చూపగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు,
బి. నాగేశ్వరరావు,
విజయవాడ.

పోస్టు గ్రాడ్యుయేట్ బి. యిడి. టీచర్లకు విజ్ఞప్తి

మహాశయా,

ఆంధ్రప్రదేశ్‌లో బి. యిడి టీచర్లుగా పని చేయుచున్న పోస్టుగ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు పరిష్కరించుకోవలసిన అనేక సమస్యలు ఏర్పడినవి. అందువలన రాష్ట్ర స్థాయిలో పోస్టుగ్రాడ్యుయేట్ బి. యిడి. టీచర్ల సంఘమును నెలకొల్పి పలితమియు, దానిద్వారా మన సమస్యలను పరిష్కరించుకొనుటకు ప్రయత్నించి పలితనియు నేను ఇంకా చాలామంది మిత్రులు భావించుచున్నాము.

గాన రాష్ట్రంలోని పోస్టుగ్రాడ్యుయేట్ బి. యిడి టీచర్లందరూ తప్పక తమ అభిప్రాయములను సాకల్యంపై సంఘమును నిర్మించుటకు తోడ్పడగలయునని విజ్ఞప్తి చేస్తున్నాను.

భవదీయుడు
పి. ఎల్ ఎస్. సుందరమ్
ఎం ఎ బి యిడి
జిల్లా పరిషత్ హైస్కూలు,
విన్నమ్మపేట (పోస్టు) కృష్ణాజిల్లా

హఠాత్తుగా రిటైరు చేసిన టీచర్లను రక్షించాలి !

మహాశయా,

విరజాముగా. ప్రతి ఏడాది విద్యా సంవత్సరం అయిన వరకు టీచర్లకంటిన్యూ అవుతారు, ఎప్పుడు ఉత్తర్వులు అందుకుంటున్నాయి.

ఈ ఏడు తి 7 2 76 జి. ఓ నెం 104 ప్రకారం హఠాత్తుగా టీచర్లను రిటైరు చేసినారు.

పలితంగా అనేక మంది ఉపాధ్యాయులు 5 నుండి జీతం కోల్పోయి అడిక్షలో పడి ఎలుకపలె విస్మృతి నిధికి గురియయ్యారు.

టీచర్లకు జరిగిన అన్యాయం తొలగించాలని, ఈ ఏడాదికి మాత్రం విద్యా సంవత్సరం అయిదవరకు కంటిన్యూ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

దొంతాడి సత్యనారాయణమూర్తి
పాలంపేటం కృష్ణమాచార్యులు
రాష్ట్ర

నైపుణ్యంలేని క్యాజువల్ కార్మికుల వేతనాల సవరింపుకు జోక్యం

ముఖ్యమంత్రికి దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 22

దక్షిణ మధ్యరైల్వేలో పనిచేస్తున్న ఒప్పందం లేని క్యాజువల్ కార్మికుల (అందులో కొందరు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నవారూ) వేతనాలు అతి తక్కువగా వున్నందున, శేషంలో మూడిరిగా వారి కిస్తున్న తక్కువ వేతనాలను సవరించాలని అయా అదికార్లను అడిగినందుకు దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ ప్రముఖ్యులకి విజ్ఞప్తి చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందిలేని, క్యాజువల్ కార్మికులు, అందులో కొందరు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు కూడా నలభాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన భీమవరం ప్రాంతంలో పనిచేస్తూ కాని ఎరిగ్రమణ, వ్యవసాయరంగంలో నిపుణతలేని క్యాజువల్ కార్మికులను రాష్ట్ర కనీస వేతనాల సలహాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్నారు.

వెస్టుగోదావరి జిల్లాకు చెందిన భీమవరం ప్రాంతంలో పనిచేస్తూ కాని ఎరిగ్రమణ, వ్యవసాయరంగంలో నిపుణతలేని క్యాజువల్ కార్మికులను రాష్ట్ర కనీస వేతనాల సలహాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన భీమవరం ప్రాంతంలో పనిచేస్తూ కాని ఎరిగ్రమణ, వ్యవసాయరంగంలో నిపుణతలేని క్యాజువల్ కార్మికులను రాష్ట్ర కనీస వేతనాల సలహాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్నారు.

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ ఒక లేఖలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్యల దృష్టికి తీసుకువస్తూ, ఆ జిల్లాల ఇతర ప్రాంతాల్లో నిపుణతలేని క్యాజువల్ కార్మికులకు రాష్ట్ర కనీస వేతనాల సలహాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్నారని తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన భీమవరం ప్రాంతంలో పనిచేస్తూ కాని ఎరిగ్రమణ, వ్యవసాయరంగంలో నిపుణతలేని క్యాజువల్ కార్మికులకు రాష్ట్ర కనీస వేతనాల సలహాలోపు నిర్ణయించిన కనీస వేతనాలకన్నా తక్కువగా పొందుతున్న

సామాజిక మార్పులకు అనువుగా రాజ్యాంగంలో మార్పులు అవశ్యకత

ఒరిస్సా న్యాయవాదుల మహాసభ సూచన

తిరుపతి, మార్చి 21

గుణాత్మకమైన కొన్ని మార్పులను, కోట్లాది ప్రజలకు మంచి సౌకర్యాలను కలుగజేసేందుకు ఒక నిజమైన సాధనంగా రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయాలని ఒరిస్సా రాష్ట్ర న్యాయవాదుల మహాసభ పిలుపు నిచ్చింది.

జాతీయ న్యాయవాదుల, న్యాయ సహాయ ఫోరం రాష్ట్రశాఖ నిర్వహించిన మహాసభ ముగింపు సమావేశంలో పై మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రజల సార్వభౌమాధికారం అత్యున్నతమైనది. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు తాత్సారం అయిపోయేందుకు రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేసేందుకు తమ ప్రతినిధుల ద్వారా ఎటువంటి ఆంక్షలు లేని సంపూర్ణాధికారాన్ని ప్రజలు కలిగి వుండాలని తీర్మానం పేర్కొంది.

న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడుతూనే కోర్టుల నిర్వహణ అధికారాన్ని తొలగించిన వలసిన అవసరం వుందని మహాసభ తీర్మానించింది.

భారత రాజ్యాంగం పెద్ద ఎత్తున ఖర్చుకి సేవచేయడానికి సమర్థమైన పాత్ర కలిగి వుండాలి. ఉన్నత వర్గంగా రాజ్యాంగం మన దేశంలో వున్న పెదరికం, అసమానతల మరియు వాస్తవాన్ని సరిగ్గా సరళికి తీసుకోవాలని తీర్మానం విజ్ఞప్తి చేసింది.

దారిద్ర్యానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ప్రధాని 21 అంశాల ఆర్థిక కార్యక్రమం ఒక సూచన ఉత్తేజాన్ని కల్గిస్తుందని మహాసభ పేర్కొంది.

వివిధ రాష్ట్ర జాతీయ మహాసభల సిఫారసులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని మహాసభ సూచించింది.

న్యాయ సహాయ కార్యక్రమాన్ని సమస్వయం చేసేందుకు తగిన చట్టం ద్వారా రాష్ట్రస్థాయిలో ఒక అధికార న్యాయ సహాయ సలహాబోర్డును ఏర్పాటు చేయాలని మహాసభ మరో తీర్మానంలో ఒరిస్సా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

బెంగాల్ మంత్రి సూచన

తిరువనంతపురం, మార్చి 21

కమ్యూనిస్టులపై అణచివేతకు అత్యున్నత రాజ్యాంగాన్ని వినియోగించేందుకు వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి డాక్టర్ శంకర్ ఘోష్ నొక్కి వక్కాణించారు.

రాజ్యాంగం శాంతియుతంగా వామపక్షాలు చేపట్టిన సవరణలకు బోయిస్తుయితే హింసాయుతమైన, శక్తివంతమైన విప్లవం ద్వారా అది జరిగి తీరుతుందని ఆయన హెచ్చరించారు.

అలాగే, ఒరిస్సా న్యాయవాదుల మహాసభలో ప్రసంగిస్తూ "రాజ్యాంగాన్ని పునఃపరిశీలించడమంటే రాజ్యాంగంలో ఏదో ఒక మార్పు కోసం మాత్రంకాదు. మారుతున్న కాలానుగుణంగా దానిలో అవసరమైన మార్పులు చేసుకోవాల్సి వుంటుంది" అని ఆయన అన్నారు.

రాజ్యాంగంయొక్క ఉద్దేశ లక్ష్యాలను కాపాడాలి సరూపంలో శాంతియుత ఆర్థిక మార్పులను తీసుకొనేందుకు రాజ్యాంగంలో కొన్ని నిబంధనలను మార్చాలి.

రాజ్యాంగంలో కొన్ని మార్పులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నంలో ప్రధాని ఇందిరా గాంధీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొత్తవేమీకావు. సమాజంలో బాగా సౌకర్యాన్నివ్వాలనడానికి అధ్యక్షులనికి ప్రయత్నించినప్పుడు కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురయ్యాయి అన్నారు ఎలా తిప్పి ద్వారా లింకన్ ఆ సమస్యను ఎదుర్కొన్నారన్నారు.

న్యాయశాస్త్రానికి సంబంధించి మౌలిక అన్న విషయాలు ఎప్పుడూ ఇలాగే ఉన్నాయి. ఎప్పుడూ ఇలాగే ఉన్నాయి. ఎప్పుడూ ఇలాగే ఉన్నాయి. అలాగే పరిస్థితులు మారుతున్నాయి. ఏదో ప్రజలకు సౌకర్యాలు లేనంత కలలు ఎలాంటి సమాధానం ఉం

యు. పి. లో ఐక్య ప్రతిపక్షం

న్యూఢిల్లీ, మార్చి 21

ఉత్తర ప్రదేశ్‌లోని లోక్‌దళ్ ప్రతిపక్ష పార్టీలు సి. ఎల్. డి., అనుసంధాన్ కిసాన్, సోషలిస్టు పార్టీలు ఇక నుండి ఒకే "బలమైన ప్రతిపక్ష పార్టీగా" వ్యవహరిస్తాయి.

రాష్ట్ర లెజిస్లేచర్ అసెంబ్లీ సమావేశం సందర్భంగా నాలుగు పార్టీల శాసనసభ్యులు సమావేశంలో పై మేరకు నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసిన మంత్రిలో సి. ఎల్. డి. ఉపనాయకుడు శ్రీ బ్రహ్మదత్ విలేకరులకు తెలియజేశారు.

నాయకత్వ సమస్య, ఉమ్మడి ప్రతిపక్షానికి ఒక పేరును తీసుకురావడం లాంటివి నాలుగు పార్టీల సంయుక్త సమావేశంలో చర్చించబడ్డాయని ఆయన తెలిపారు.

మార్చి 27 న శాసనసభ నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో అనుసరించవలసిన విధానాన్నికూడా నాలుగు పార్టీలు రూపొందించుకున్నాయి.

సంయుక్త ప్రతిపక్ష అభ్యర్థులుగా నలుగురు అభ్యర్థులను బలపరచాలని నాలుగు పార్టీలు అంగీకరించాయి.

యూత్ కాంగ్రెస్ నూతన వ్యూహం

హైదరాబాద్, మార్చి 21

శక్తివంతమైన సామాజిక - ఆర్థిక కార్యక్రమాలతో యూత్ కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించుటకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ విషయాన్ని పత్రికా సమావేశంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజయ్ గాంధీ ప్రకటిస్తూ ప్రజల వద్దకు యూత్ కాంగ్రెస్ తీసుకెళ్లేందుకు యీ నూతన వ్యూహం దోహదం చేస్తుందన్నారు.

బాల్‌బాయిమండి యూత్ కాంగ్రెస్‌ను క్రియాశీలమైనదిగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తమ కార్యక్రమాలు వాలంటరీ విధానానికి పరిమితమవకుండా జిల్లా యూనిట్లను కోరటం జరిగిందన్నారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా కమిటీల కార్యకలాపాలను జాగ్రత్తగా పరిశీలిస్తుందని తెలిపారు.

"అతివాద మితవాద" వివాదాలతో యువజనులు విప్లవకారుల పట్టుదలనే తన వైపు కలిగి శ్రీ సంజయ్‌గాంధీ పునరుద్ఘాటించారు. ప్రభుత్వం తమ వైపు తిప్పుకొని ఒకే ప్రధాన లక్ష్యమని అయనన్నారు. యువకుల ప్రధాన కర్తవ్యం ప్రజల సంక్షేమమని చెప్పారు.

ఏ రాజకీయ పార్టీయొక్క రాజకీయ పరిణామాలు దాని లోపాలన్నారు. వీటిని చెప్పడానికి ఇటీలిండ వుంటాయని పేర్కొన్నారు.

డైనమైట్ల కేసులో ముద్దాయిలకు రిమాండ్ పొడిగింపు

బరోడా, మార్చి 21

బరోడా డైనమైట్ కేసులో ముద్దాయి లైన జార్జ్‌ఫెర్నాండెజ్ శ్రీ కీర్తిభట్, ఇతరులు ఎంపీ కార్పొరేటర్ శ్రీజస్వంత్‌సింగ్ చౌహాన్‌కు రిమాండ్‌ను నేటి నగర మెజిస్ట్రేట్ తన గతి పొడిగించారు. శ్రీ నవీన్ చంద్ర జతకూడి మరో నాలుగు రోజులు పొడిగించారు.

ఈ కేసులో నిందితులపై సహా యింత వరకూ ఎవరినీ పట్టుకోలేదని ఆరోపించారు.

గుజరాత్ జనసంఘ్ అధ్యక్షుని రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 21

గుజరాత్ జనసంఘ్ అధ్యక్షులు శ్రీ దేవదత్తకుమార్ ఎపిలో ఇచ్చిన రాజీనామాను గుజరాత్ జనసంఘ్ పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది.

పార్టీ ఉపాధ్యక్షులు జనతాఫ్రంట్ మాజీ మంత్రి శ్రీ కిషోర్‌లాల్‌ను పార్టీ అధ్యక్షులుగా నియమించాలని యీయన సూచించారు.

రోడ్ల అభివృద్ధికి చెరుకు సెస్సునుండి 50 శాతం నిధులు

విశాఖపట్నం, మార్చి 21

చెరకు పండే ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి చెరకు సెస్సునుండి 50 శాతం నిధులు అనుమతియిస్తే రైతులకు ఉపయోగించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని రోడ్లు భవనాల శాఖామంత్రి శ్రీ పి. హెచ్. వెంకటరావు నేడు కృష్ణాజిల్లా చోడవరంలో ప్రసంగిస్తూ తెలిపినారు.

రు. 50 లక్షలతో నిర్మించిన వంతెనను అయన ప్రారంభించారు.

బాక్సైట్ ఖనిజాల అన్వేషణకై రు. 50 లక్షల కేటాయింపు

రూర్కెలా, మార్చి 21

ఒరిస్సా ఆంధ్రప్రదేశ్, తూర్పు కోస్తా నిధులు ఖర్చు కల్పించి, కార్మికులు పంతృప్తిని వ్యక్తంచేశారని అయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ గత సంవత్సరంలాగా ఈ సంవత్సరం ఉక్కుకర్మాగారాలకు విద్యుత్ కొరతలేదని విద్యుత్ కొరతవలన ఉత్పత్తి దెబ్బతిన్నదంటూ వస్తున్న వార్తలు తప్పుకొట్టివేయబడ్డాయని తెలిపారు.

ఎక్కడా విలేకరులతో మాట్లాడుతూ అయా మినియం కర్మాగారం మొదటిసారిగా ప్రారంభించి బయటపడుతుందని తెలిపారు.

కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లో ఏక ఒక్కటి స్థాపించుకోవలసి వుంటుందా అని అడిగిన ప్రశ్నకు కార్పొరేట్ కర్మాగారం ఉన్నవి పరిగణ అవసరమని అన్నారు.

ఫెరో మాంగనీస్ కర్మాగారం నిర్మాణం కేంద్రం పరిశీలన కొనసాగుతుందని తెలిపారు.

గత సంవత్సరంకన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతిత్పత్తిలో ఉక్కు కర్మాగారాల్లో 16 శాతం అదనపు ఉత్పత్తి జరగవచ్చునని అయన తెలిపారు.

ఉక్కు కర్మాగారాల 82 శాతం ఉత్పాదక శక్తిని వినియోగించాయని అన్నారు.

ఉక్కు కర్మాగారాల యూనియన్లలో కార్మికుల ప్రాతినిధ్యం అనేదానిగురించి ప్రశ్నించగా, భారత ఉక్కు కంపెనీ లిమిటెడ్ యూనియన్ బోర్డులో ఎన్నికల ప్రక్రియ అలాగే యూనియన్ ఉక్కు కర్మాగారం

యూత్ కాంగ్రెస్ నూతన వ్యూహం

హైదరాబాద్, మార్చి 21

శక్తివంతమైన సామాజిక - ఆర్థిక - కార్యక్రమాలతో యూత్ కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించుటకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ విషయాన్ని పత్రికా సమావేశంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజయ్ గాంధీ ప్రకటిస్తూ ప్రజల వద్దకు యూత్ కాంగ్రెస్ తీసుకెళ్లేందుకు యీ నూతన వ్యూహం దోహదం చేస్తుందన్నారు.

బాల్‌బాయిమండి యూత్ కాంగ్రెస్‌ను క్రియాశీలమైనదిగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తమ కార్యకలాపాలు వాలంటరీ విధానానికి పరిమితమవకుండా జిల్లా యూనిట్లను కోరటం జరిగిందన్నారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా కమిటీల కార్యకలాపాలను జాగ్రత్తగా పరిశీలిస్తుందని తెలిపారు.

"అతివాద మితవాద" వివాదాలతో యువజనులు విప్లవకారుల పట్టుదలనే తన వైపు కలిగి శ్రీ సంజయ్‌గాంధీ పునరుద్ఘాటించారు. ప్రభుత్వం తమ వైపు తిప్పుకొని ఒకే ప్రధాన లక్ష్యమని అయనన్నారు. యువకుల ప్రధాన కర్తవ్యం ప్రజల సంక్షేమమని చెప్పారు.

ఏ రాజకీయ పార్టీయొక్క రాజకీయ పరిణామాలు దాని లోపాలన్నారు. వీటిని చెప్పడానికి ఇటీలిండ వుంటాయని పేర్కొన్నారు.

సంజయ్‌గాంధీ ఢిల్లీ పయనం

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రప్రదేశ్‌లో మూడురోజుల పర్యటనను పూర్తిచేసుకుని యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడ నుండి ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

విమానాశ్రయంలో శ్రీ సంజయ్‌కి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి మర్రి చెన్నారెడ్డి, ఎ. సి. సి. అధ్యక్షులు శ్రీ వెంకటనారాయణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కేశవరావు ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

తిరుపతికు డి ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సంజయ్‌కి ఆనందమంది లెక్కలేనట్లు పూలదండలు వేసి సత్కరించారు.

శ్రీ మాపుళ్ళయ్య మృతి

ఏలూరు, మార్చి 21

శ్రీ కడపు మాపుళ్ళయ్య తన ఓటా ఆలో యిటీలో మరణించారు. అయన వయస్సు 80 సంవత్సరాలు

అయన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తగా జీవితం ఉద్యమానికి ఎనలేని సేవ చేశారు. అయన కృషివల్లనే పార్టీ కొలుపుకొని కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలతో పెనవేసుకు పోయాయి.

బాక్సైట్ ఖనిజాల అన్వేషణకై రు. 50 లక్షల కేటాయింపు

రూర్కెలా, మార్చి 21

ఒరిస్సా ఆంధ్రప్రదేశ్, తూర్పు కోస్తా ప్రాంతంలో అపారమైన బాక్సైట్ నిక్షేపాలు ప్రస్తుతం ఈ రాష్ట్రంలో సర్వేలు తీసుకుంటే భారత యూనిట్ సర్వేకు రు. 50 లక్షలు ఈ సంవత్సరం కేటాయించి చేయబడి దని ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ చంద్రశేఖర్ సాహు తెలియచేశారు.

యు. పి. లో ఐక్య ప్రతిపక్షం

న్యూఢిల్లీ, మార్చి 21

ఉత్తర ప్రదేశ్‌లోని లోక్‌దళ్ ప్రతిపక్ష పార్టీలు సి. ఎల్. డి., అనుసంధాన్ కిసాన్, సోషలిస్టు పార్టీలు ఇక నుండి ఒకే "బలమైన ప్రతిపక్ష పార్టీగా" వ్యవహరిస్తాయి.

రాష్ట్ర లెజిస్లేచర్ అసెంబ్లీ సమావేశం సందర్భంగా నాలుగు పార్టీల శాసనసభ్యులు సమావేశంలో పై మేరకు నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసిన మంత్రిలో సి. ఎల్. డి. ఉపనాయకుడు శ్రీ బ్రహ్మదత్ విలేకరులకు తెలియజేశారు.

నాయకత్వ సమస్య, ఉమ్మడి ప్రతిపక్షానికి ఒక పేరును తీసుకురావడం లాంటివి నాలుగు పార్టీల సంయుక్త సమావేశంలో చర్చించబడ్డాయని అయన తెలిపారు.

మార్చి 27 న శాసనసభ నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో అనుసరించవలసిన విధానాన్నికూడా నాలుగు పార్టీలు రూపొందించుకున్నాయి.

సంయుక్త ప్రతిపక్ష అభ్యర్థులుగా నలుగురు అభ్యర్థులను బలపరచాలని నాలుగు పార్టీలు అంగీకరించాయి.

కొల్లూరులో రాష్ట్రస్థాయి పశు ప్రదర్శన

తెనాలి, మార్చి 21

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో గల కొల్లూరులోని పశువుల కార్యక్రమాలు ఈ మోరియల్ అంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పశు ప్రదర్శన. ఎడ్ల పోటీలను ఆదివారం కొల్లూరు సర్పంచ్ శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రారంభించారు

రాష్ట్రం నలుమూలలనుండి 115 జతల పశువులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ప్రదర్శన 10-రోజులపాటు జరుగుతుంది

19 ఎకరాల స్థలంలో 10 వేల అర్థంలో సుమారు 7 వేలమంది ప్రదర్శనను తిలకించేందుకు గ్యాలరీలను చేస్తారు

సు 11,000 జరిపుచేసి 22 జతల పశువులు పోటీలో గెలుపొందిన టీములకు బహుమతులందజేస్తారు. నిర్ణయించారు.

ప్రారంభంలో శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రసంగిస్తూ వాలంటీర్ పోటీలను నిర్వహించాలని, ప్రదర్శన మిత్తం వ్యవహారాలు, పశువైద్యశాఖ వహించాలన్నారు. నిర్ణయించారు.

ప్రారంభంలో శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రసంగిస్తూ వాలంటీర్ పోటీలను నిర్వహించాలని, ప్రదర్శన మిత్తం వ్యవహారాలు, పశువైద్యశాఖ వహించాలన్నారు.

పన్నుకారు మధ్యతరగతి రైతులు పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయని, వారికి యిచ్చిన రుణాలపై వడ్డీరేట్లను పరిశీలించ అని అయన ట్రాక్టరుకు మాత్రం కోరారు.

గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ శ్రీ పుచ్చలపాటి శ్రీరాములు ప్రదర్శనకు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీరాములు మాట్లాడుతూ ఈ పశు ప్రదర్శన రాష్ట్రంలోని ఎంత ప్రదేశాల నుండి వచ్చిన రైతులు వారి అనుభవాలను ఒకరికొకరు తెలుసుకునేందుకు దోహదం చేస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. వి. రావు, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ శ్రీ ఎ. వి. సుబ్బయ్య, అనేక మంది రైతులు పాల్గొన్నారు.

సంజయ్‌గాంధీ ఢిల్లీ పయనం

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రప్రదేశ్‌లో మూడురోజుల పర్యటనను పూర్తిచేసుకుని యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడ నుండి ఢిల్లీకి తిరిగి వెళ్ళారు

విమానాశ్రయంలో శ్రీ సంజయ్‌కి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి మర్రి చెన్నారెడ్డి, ఎ. సి. సి. అధ్యక్షులు శ్రీ వెంకటనారాయణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కేశవరావు ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

తిరుపతికు డి ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సంజయ్‌కి ఆనందమంది లెక్కలేనట్లు పూలదండలు వేసి సత్కరించారు.

హిమాచల ప్రదేశ్‌లో సారాయి అమ్మకం పాక్షికంగా నిషేధం

సిమ్లా, మార్చి 21

ఏప్రిల్ ఒకటో తేదీనుండి హిమాచల ప్రదేశ్‌లో సారాయి అమ్మకం నిషేధించబడింది.

ఈ నిషేధం ఉత్తర్వులు బార్లు, రెస్టారెంట్లు, హోటల్స్‌కు వర్తిస్తుందని ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ రాంలాల్ నేడు ప్రకటించారు.

కొత్తగా ప్రారంభించే సారాయి దుకాణాలకు అనుమతి ఇవ్వబడదు.

మద్యం అమ్మే దుకాణాలను కొనుగోలు చేసిన వారికి ఉన్నంతవరకు వాటిని నిర్వహిస్తారు.

హరియాన కాంబీలు, కార్మికుల నివాస ప్రాంతాలనుండి కూడా మద్యపానీయాల దుకాణాలను తరలించడం జరుగుతుంది.

రైతులకు, 20 సంవత్సరాలకు పైన వయస్సు యువకులకు మద్యం అమ్మడాన్ని నిషేధించడం జరుగుతుంది. ఎగుమతులకు తప్ప కొత్తగా ప్రారంభించే డిస్టిలరీలకు అనుమతి ఇవ్వడం జరగదని శ్రీ రాంలాల్ తెలిపారు.

అయితే సారాయి అమ్మే దుకాణాలలో దీని అమ్మడానికి అనుమతించడం జరుగుతుంది.

కడపజిల్లా చేనేత కార్మిక సదస్సు

ప్రొద్దుటూరు, మార్చి 22

